


# కబ్జా కోరల్లో కందవాడ వాగు

- కందవాడ సర్వే నెం 516లో నక్ష వాగు కబ్జా
- కల్వర్ట్ తో సుమారు 2 ఎకరాలమేరా వాగు పూడ్చివేత
- జాలగూడ ఎర్రోనికోటాల మల్లారెడ్డి గ్రామాలు కలయికతో సుమారు 500 ఎకరాల వర్షపు నీరు కలుపుతూ ఈ వాగు నేరుగా ఈసీ వాగులో కలుస్తుంది
- గ్రామానికి చెందిన ఓ బడా నాయకుడి అండతోనే
- కబ్జా పర్వం కొనసాగిందన్న ఆరోపణలు
- వాగు పూడ్చివేతతో పంటపొలాల్లోకి వరదనీరు
- నిద్రవస్థలో చేవెళ్ల ఇరిగేషన్ శాఖ అధికారులు
- వాగు పునర్నిర్మాణం చేపట్టాలని రైతుల డిమాండ్



**చేవెళ్ల, మార్చి 14 నవభూమి :** భూముల ధరలు పెరగటంతో అక్రమార్కులు వాగులు, వంకలు, చెట్లు గుట్టలు వదలటంలేదు కొందరు భూమాయగాళ్లు. అడిగేది ఎవడ్రా...అంత మాఇష్టం అన్న తీరులో బరితెగించి ఇబ్బడి ముబ్బడిగా కబ్జాలు చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు కొందరు రియల్ మాయగాళ్లు. సాక్షాత్తు నక్షలో ఉన్న పెద్ద వాగును కూడా మింగేశాడు ఓ భూబకాసురుడు. వాగును కబ్జా చేసి ఆపై వాగులో నిర్మించిన కలవర్ట్ తో సహా పూడ్చివేశారు. చేవెళ్ల మండలపరిధిలో కందవాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 516 లో నక్షలో ఉన్న ( కోలోడుక ) వాగు చుట్టూ గ్రామాలు అయినా జాలగూడ, ఎర్రోనికొటాల, కందవాడ, మల్లారెడ్డి గూడా గ్రామాలను కలుపుకుంటూ సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూముల వర్షపు నీరు దిగువకు పారుతూ వెళ్లి నేరుగా ఈసీ వాగులో కలుస్తుంది. కాని ఇప్పుడు ఈ వాగు కనిపించదు. కందవాడ - గుండాల రోడ్డు పక్కన ఆనుకుని ఉన్న భూముల ధరలు కోట్లల్లో పలుకుతుండంతో నక్ష వాగు అయినా ( కోలోడుక) ఈ వాగు కందవాడ 516 సర్వే నెంబర్ లో ఉన్న పొలాలను కలుపుకుంటూ వెళుతుండటంతో కొందరు భూకబ్జారాయులు గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే టిప్పర్ లతో మట్టిని పోసి వాగును పూడ్చి వేశారన్నా ఆరోపణలు ఉన్నాయి. ఈ (కోలోడుక ) వాగు కబ్జా కందవాడ గ్రామానికి చెందిన ఓ బడా రాజకీయ నాయకుడి అండదండతోనే వాగు కబ్జా జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఎగువనుండి ప్రవహించే వరద నీరు 500 వందల ఎకరాల పొడవు ఉధృతంగా దిగువకు ప్రవహిస్తూ నేరుగా ఈసి వాగులో కలుస్తుంది.

**వాగు కబ్జాతో పంట పొలాల్లోకి వరద నీరు రైతుల ఆందోళన**

ఇప్పుడు ఈ వాగు పూడ్చివేతకు గురవడంతో వర్షాకాలంలో ఎగువనున్న పలు గ్రామాల వర్షపు నీటిని కలుపుకుని ఉధృతంగా ప్రవహిస్తూ దిగువకు దారి లేకపోవటంతో వరద నీరు పక్కనున్న పంట పొలాల్లో నిలిచి చెరువును తలపిస్తుందని రైతులు తెలిపారు. పంట పొలాల్లో వర్షంలో నిలవడంతో పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల మండల పరిధిలో ఇలాంటి కబ్జాలు మరెన్నో జరుగుతున్న సంబంధిత చేవెళ్ల ఇరిగేషన్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**కార్యాలయం ముందు కనిపించని సూచిక బోర్డు -**

ఇరిగేషన్ కార్యాలయం నియోజకవర్గ కేంద్రానికి దూరంగా ఓ ప్రైవేట్ భవనములో కొనసాగుతుండటం, కార్యాలయం ముందు ఇరిగేషన్ కార్యాలయం బోర్డు లేకపోవటం గమనర్హం. ఎవరైనా కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయాలన్న కార్యాలయం ఉందన్న విషయం కూడా రైతులకు తెలియని పరిస్థితి ఏర్పడింది. అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదిస్తే స్పందించడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు కార్యాలయం ముందు ఇరిగేషన్ శాఖ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చేవెళ్ల ఇరిగేషన్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి ఇప్పటికైనా చర్యలు తీసుకుని వాగును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.






నవభూమి
తెలంగాణ
అనుబంధం
15 మార్చి ,2025 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


# మండే ఎండలు

- పది రోజులపాటు ఉక్కపోత..వడగాల్పులు
- పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు
- మార్చినెలలోనే ఇలా..ఇక ఏప్రిల్‌లో ఎలా?
- 20 నుంచి 24 మధ్య అకాలవర్షాలకు ఛాన్స్
- రైతులు అప్రమత్తంగా ఉండాల్సిందేనంటున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. పది రోజులుగా సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను బేంబెలెత్తిస్తున్నాయి. మధ్యాహ్నం వేళ ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే గొడుగులు చేతపట్టుకుని రావాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉక్కపోత వేధిస్తోంది. హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉందంటే ఇక ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందోననే చర్చ మొదలైంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నా యని, రానున్న పది రోజుల్లో భిన్నమైన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ వెదర్ మెన్ షాకింగ్ న్యూస్ చెప్పాడు.



తెలంగాణలో మార్చి 19 వరకూ ఇదే విధంగా వేడిగాలులు, ఎండల ప్రభావం ఉంటుందని తెలంగాణ వెదర్ మెన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశాడు. అలాగే ఈనెల 20 నుంచి 24 మధ్య ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని తెలిపాడు. మార్చి 20 నుంచి అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు. అలాగే వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు సైతం చోటు చేసుకుంటాయంటూ ట్వీట్ చేశాడు. అలాగే అకాల వర్షాలతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించినప్పటికీ రైతులకు మాత్రం నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించాడు. పంట నష్టం జరగకుండా రైతన్నలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించాడు.

మరోవైపు హైదరాబాద్‌లోనూ రానున్న రెండ్రోజుల పాటు 42 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మంచి ర్యాల, జగిత్యాల, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో అలెర్ట్ జారీ అయిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అలాగే మరో 7 జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సాధారణం కంటే 3.3 సెల్సియస్ డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## వాడ వాడలా హోళీ సంబరాలు


వార్త లోపలి పేజీల్లో

# కన్నుల పండువగా శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకల్యాణం

## ■ భక్తజనంతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**వెంకటాపురం నూగూర్-నవభూమి :-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం శుక్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చకుల మంత్రోచ్చరణల నడుమ కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు ములుగు జిల్లాతో పాటు ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు రావడంతో దేవాదాయశాఖ చలువ పందిళ్లు,విద్యుత్ దీపాలను,తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అదే విధంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు మంచినీటి బాటిళ్ల,పులిహోర ప్యాకెట్లను, అందజేశారు. శ్రీవారికి పట్టు వస్త్రాలు, చందన సుగంధ హారాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి. వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కళ్యాణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని స్వామివారిని దర్శించుకుని భక్తితో వెంకటేశ్వరుని కళ్యానం సందర్భంగా పట్టు వస్త్రాలు చందన సుగంధ హారాలు సమర్పించినట్లు తెలిపారు.సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు సాంబశివరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ అజయ్ పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.






# మండల కేంద్రంలో యువకులు చిన్నారులు: ఘనంగా హెూలీ సంబరాలు




**వీపనగండ్ల మార్చి 15 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా గ్రామాల్లో హెూలీ పండగ వేడుకలు యువకులు చిన్నారులు జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో యువతీ యువకులు రాజకీయ నాయకులు యువకులు హెూలీ పూసుకొని కేరింతలు వేస్తూ హ్యాపీ హెూలీ హ్యాపీ హెూలీ కేరింతలు వేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యువకులు చిన్నారులు

# ఆర్టీసీ బస్సు స్టాండ్‌లలో కనీస వసతులు కల్పించాలి: సిపిఎం డిమాండ్




**వికారాబాద్ జిల్లా మార్చ్ 14 (నవభూమి ) ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా పరిధిలో ఉన్న 20మండలలో ఉన్నా బస్సు స్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, గౌరవ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు వికారాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. జిల్లాలో ఉన్న మెయిన్, మెయిన్ 70 కి పైగా బస్ స్టాప్ లలో బాత్ రూమ్‌ల సౌకర్యం, మంచినీళ్ళ సౌకర్యాలు ఏర్పాట్లు చెయ్యాలని, ఎండలు ముదురుతున్నవి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు బస్సు లా సంఖ్య పెంచాలని,తాండూర్ కొడంగల్, పరిగి, వికారాబాద్ లలో రిపేర్లలో ఉన్న వాటర్ పిల్టర్స్ ను వెంటనే బాగుచేయించాలని కోరుతున్నాము. భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీగా జిల్లా అధికారులకు, ఎంఎల్ఏ లకు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లిసిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్‌లి

# వెంకన్న మృతదేహానికి నివాళులు అర్పించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మార్చి 14 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మత్స్యకారుడు బాధ వెంకన్న నిన్న సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వల చిక్కుకొని మరణించగా, వారి పార్దివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, 10000 ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా పద్మశాలి కుటుంబాల హెూలీ సంబరాలు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 14,నవభూమి:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని పద్మశాలి కుటుంబ సభ్యులు సతీసమేతంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. కుల బంధువులతో కలిసి రంగుల హెూలీ ఆడుతూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి పెద్దలు మాట్లాడుతూ, కుల బంధువులందరితో కలిసి ఉండటం ఎంతో హర్షణీయమైన విషయం. పద్మశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే మనందరం ఐక్యంగా ముందుకు సాగాలి. కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, కులంలో ఇంకా అట్టడుగున ఉన్న కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, రాజకీయ రంగంలో కూడా పద్మశాలిలకు మంచి స్థానం దక్కించాలి అనే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం లో అందరూ ఏకాభిప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పద్మశాలి సంఘం జిల్లా



అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ, పద్మశాలిల ఐక్యతే మన బలమని, అందరం కలిసి పద్మశాలిల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జై పద్మశాలి, జై జై మార్కండేయ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది

# శ్రీ బొమ్మల వంశీయుల వేల్పుల పండుగ శ్రీ సమ్మక్క -సారలమ్మ జాతర

**ఆళ్లపల్లి మార్చి 14 నవభూమి:** జాతర శుభ సందర్భంగా మండల స్థాయి వాలీవాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులు ప్రథమ బహుమతి బోడాయి కుంట రూ. 5016లు, ద్వితీయ బహుమతిచంద్రాపురం రూ. 3016లు, తృతీయ బహుమతి రూ. 1516లు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమము నకు ముఖ్య అతిధిగా జోగ.రాంబాబు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బహుమతులు అందచేసిన తదనంతరం ఆయన మాట్లాడుతూ మా కోయజాతి లోని పుట్టు పూర్వోత్తరాలు తెలియ పరిచే పండుగలే వేల్పుల పండుగలు. కోయ జాతిలో గోత్రాలు మూడవ, నాల్గవ, ఐదవ, ఆరవ, ఏడో గట్లు గాను, ఇక వేల్పులు (దేవతలు ) పగిడిద్ద రాజు, లక్ష్మి దేవత, రెక్కల రామక్క, నరణసూరుడు, గడికామ రాజు, దండి మారమ్మ,యడమ రాజు, యిలా ప్రతీ ఇంటి పేరు వారికి వేల్పులుంటాయి.ఈ వేల్పుల పండుగ తెలంగాణ, ఆంధ్రా, ఒడిస్సా,ఛత్తిస్ ఘడ్ రాష్ట్రాల లోని కోయ వారు, సంవత్సరము, రెండు సంవత్సరాలకు,మూడు సంవత్సరాలకొక సారి జరుపు కుంటారు.ఈ వేల్పుల గుడ్డ,ఎట్టి ని గుడ్డ దీన్ని డాల్ గుడ్డ అంటారు.కోయ డో లీ లు కోయ చరిత్ర ను చెప్పు తారు.ఈ డాల్ గుడ్డ లో బొమ్మలరూపంలో కోయ వారి చరిత్ర ఉన్నదని,ఉపవాసముండి దీన్ని తయారు చేస్తారు అన్నారు.ఈ పండుగ ఆరంభాని కి ముందే ఆ ఇంటి పేరు వారు వేల్పుల గద్దె ను శు



భ్రపరిచి,పసుపు,కుంకుమ,నై వేద్యం(కోడి ని )ఇచ్చి పండుగ ఏ రోజు జరిగే ది,ముందు గా తమ ఇంటి పేరు వారెక్క డెక్క డున్నారో అచ్చటి కి వార్తలు పంపిస్తా రు,పూజారులు,వడ్డె వీరి ఆధ్వర్యంలో ఈ పండుగ లు నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో జోగ.సారయ్య,చిన గౌరయ్య,లక్ష్మి నర్సు,కనకరాజు,ఈసం సమ్మయ్య,నారాయణ,వసంత రావు,శ్రీను, లక్ష్మయ్య,రామయ్య,పాయం,సత్యనారాయణ,మద్దెల పాపరావు, పాయం పాపా రావు,కొమరం బొర్రయ్య,గోగ్గల.రమేష్,క్రీడాకారులు,గ్రామ కమిటీ సభ్యులు,భక్తులు విశేషంగా హాజరై మొక్కలు చెల్లించు కున్నారు.

# గ్రామ గ్రామాల్లో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న యువతీ యువకులు

## హెూలీ పండుగ స్నేహానికి సంతోషానికి ప్రతీక



**మోమిన్ పేట మార్చి 14 (నవభూమి )ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా కేంద్రంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ రంగుల కేళి అంటూ పట్టణంలోని యువతి యువకులు చిన్నా పెద్ద తారతమ్మం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ బి ఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకుడు మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్కాం,గ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఇతర పార్టీల నాయకులు నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వికారాబాద్ పట్టణంలో శుక్రవారం నాడు హెూలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. తెల్లవారుజాము నుంచే పట్టణంలో పురవీధులలో యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి తాముని దహన కార్యక్రమంలో ప్రతివాడులలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో వివిధ సంఘాల నాయకులు పట్టణంలోని పెద్దలు కులమతాలకు తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు.రంగుల పండుగ హెూలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హెూలీ నాడు కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారు

# స్టేట్ బ్యాంక్ ఎటిఎంలోకి దూసుకెళ్లిన కారు

## ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో తప్పిన ప్రమాదం




**రామగిరి మార్చి 14 నవభూమి:** రామగిరి మండలం సెంటనరి కాలనీ స్టేట్ బ్యాంకు ఏటీఎంలోకి శుక్రవారం కారు తీసుకెళ్లింది. సెంటనరీ కాలనీ ఎన్.సి క్వాటర్ చెందిన సింగరేణి అధికారి రవీందర్ కారు స్టేట్ బ్యాంకు ఎటిఎం లోకి ఒక్కసారి దూసుకు పోవడంతో ఏటీఎం యొక్క గద్దెకు ఢీకొని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో పెద్ద ప్రమాదం నుండి రవీందర్ బయటపడ్డాడు.108 సమాచారం అందించడంతో సిబ్బంది రవీందర్ ను సింగరేణి డిస్పెన్సర్ కు చికిత్స నిమిత్తం తరలించారు. హెూలీ పండుగ సందర్భంగా బ్యాంకు సెలవు దినం కాగా అక్కడ జనం ఎవరు లేకపోవడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు.

# దొరికిన మొబైల్ ఫోన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగింత- శభాష్ మనోహర్

**రామగిరి మార్చి 14 నవభూమి:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని టైర్ కొట్టు సమీపంలో శుక్రవారం రోడ్డుపై రెడ్ మీ మొబైల్ ఫోన్ కనిపించడంతో నవాబ్ పేట గ్రామానికి చెందిన కట్ట మనోహర్ తన తండ్రి శ్రీనివాస్ తో కలిసి మొబైల్ ఫోన్ ను రామగిరి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీంతో పోలీసులు మనోహర్ ను అభినందించారు.



# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## మెదక్ వనిత క్లబ్ అధ్యక్షురాలు బెజుగం విమల రాణీ




**మెదక్ ప్రతినిధి నవభూమి-** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళల దినోత్సవ వేడుకలను ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మెదక్ వనిత క్లబ్ అధ్యక్షురాలు బెజుగం విమల రాణీ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి మహిళ పురుషుడితో సమానంగా ప్రతి దాంట్లో పోటీ పడితేనే తగిన ప్రాధాన్యత లభిస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలు ఉద్యోగాలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు సాదిస్తున్నారని పేర్కొన్నారు. మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు.

అంతకు ముందు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కార్యదర్శి రాజేశ్వరి,జిల్లా కో ఆర్డినేటర్ సిర్న శారద, సృజన, సారిక, అనురాద ,పరమేశ్వరి తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసుకుందాం: అంబేద్కర్ యూత్ కన్వీనర్ దయ్యపు రాజు



**వీపనగండ్ల, మార్చి 15 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల మాసంలో నిర్వహించే ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసుకుందామని అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ దయ్యపు రాజు తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ,, మార్చి 23 వ తేదీన గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం భవనంలో నిర్వహించే సమావేశానికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగస్తులు, గ్రామ పెద్దలు, యువతి, యువకులు సమావేశంలో పాల్గొని మహనీయుల ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఏప్రిల్ నెలలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాల సంబరాలను అందరం కలిసి ప్రణాళిక ప్రకారం విజయవంతం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల నాగరాజు, గడ్డల రాముడు, దయ్యపు రాము, మీసాల సహదేవుడు, దయ్యపు రవి వర్మ తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో రైతు మృతి

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 14 :** మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామానికి చెందినరైతు తోట వెంకటేశ్వ రావు (37) తండ్రి రామారావు,అప్పుల బాధతో పురుగుమందుతాగి మృతి చెందిన సంఘటన శు క్రవారం వెలుగులోకి వచ్చింది

# బాధ వెంకన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి మార్చి 14 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాధ వెంకన్న నిన్న రాత్రి తాళ్లకుంటలో తోటి మత్స్యకారులతో కలిసి చేపలు పటుతుండగా ప్రమాదవశాత్తు వల చుట్టుకొని నీటిలో మునిగి మరణించగా వారి పార్థివా దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా సంపత్, పాల్గొన్నారు

# ప్రజల జీవితాల్లో హెూలీ పండగ రంగుల వెలుగులు నింపాలి

## మెదక్ వాసవి క్లబ్ అధ్యక్షులు బెజుగం విట్టలేష్ గుప్తా



**మెదక్ ప్రతినిధి నవభూమి-** ప్రజల జీవితాలలో హెూలీ పండుగ రంగుల వెలుగులు నింపాలని మెదక్ వాసవి క్లబ్ అధ్యక్షులు బెజుగం విట్టలేష్ గుప్తా అన్నారు.శుక్రవారం హెూలీ పండుగను పురస్కరించుకొని మెదక్ పట్టణంలో ఆర్యవైశ్య మహా సభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజివి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద హెూలీ వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ వాసవి క్లబ్ అధ్యక్షులు బెజుగం విట్టలేష్ గుప్తా మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హెూలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరి యాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హెూలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుం టున్నట్లు తెలిపారు.వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకొని ధూం ధాంగా సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు,కార్యదర్శి పార్థివ నాథ్,కోశాధికారి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు లక్ష్మీపతి,వాసవి క్లబ్ కార్యదర్శి వినేశ్, హరీష్, శ్రీనివాస్, వేంకటేశం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా ఆదిలక్ష్మికి అవార్డు

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 14:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీ నగర్ అంగన్వాడి టీచర్ డి ఆదిలక్ష్మిని ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి అవార్డు, ప్రశంస పత్రాలు అందజేశారు.స్త్రీశిశు సంక్షేమశాఖ మధిర ప్రాజెక్టు పరిధిలోని ఎర్రుపాలెం మండలం మూడవ సెక్టార్ పరిధిలోని లక్ష్మీనగర్ అంగన్వాడి టీచర్ డి.ఆదిలక్ష్మి ఉత్తమ అవార్డుకు ఎంపిక యింది.మహిళాదినోత్సవం సందర్భంగా ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డును ప్రశంస పత్రాన్ని గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ సమక్షంలో జిల్లాఅధికారులు చేతుల మీదగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డుకి ఎంపికైన ఆదిలక్ష్మికి అంద జేశారు